E69 NEWS

తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు

SEP 13

## తెలుసుకుందాం !

### ఆగస్టు 13 : చరిత్రలో ఈరోజు

**1814:** ఫ్రాన్సిస్ స్కాట్ కీ, బాల్టిమోర్ పోర్టులో ఉండగా, బ్రిటిష్ దళాలు నగరంలోకి ప్రవేశించి, స్టార్-స్పాంగిల్డ్ బ్యానర్ (ప్రస్తుత అమెరికా జాతీయ గీతం) వ్రాయడానికి ప్రేరణ పొందిన సంఘటనను చూశారు.

**1940:** రెండవ ప్రపంచ యుద్ధంలో భాగంగా, ముస్సోలినీ దళాలు లిబియా సరిహద్దును దాటి ఈజిప్టులోకి ప్రవేశించాయి.


శనివారం తెలుగు గళం 13 ఆగష్టు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్

# ప్రారంభమైన రష్యా బెలారస్‌ల సంయుక్త సైనిక విన్యాసాలు



మాస్కో : నాటో సరిహద్దుల్లో శుక్రవారం రష్యా, బెలారస్‌లు సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించినట్లు రష్యా రక్షణ శాఖ తెలిపింది. జపాడ్ - 2025 వ్యాయామంలో భాగంగా రష్యా మరియు బెలారస్‌లు సంయుక్తంగా ఆయుధాలను ప్రదర్శించనున్నాయి. "కమాండర్లు మరియు సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, ప్రాంతీయ మరియు సంకీర్ణ దళాల సమూహాల సహకార స్థాయి మరియు క్షేత్రస్థాయిలో శిక్షణను మెరుగుపరచడం ఈ సైనిక విన్యాస లక్ష్యాలు" అని టెలిగ్రామ్‌లో పేర్కొంది. పోలాండ్ సరిహద్దులో చేపడుతున్న సైనిక విన్యాసాలు ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టడం లేదని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రీ పెస్కోవ్ గురువారం తెలిపారు.

# బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సో నారోకి 27 ఏళ్ల జైలు శిక్ష



బ్రెజిలియా : బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సో నారోకి జైలు శిక్ష పడింది. బ్రెజిల్ కోర్టు.. 27 ఏళ్ల జైలు శిక్ష విధించింది. సైనిక కుట్ర కేసులో బోల్సో నారోకి జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఐదుగురు న్యాయమూర్తుల ప్యానెల్ ఈ శిక్షను ఖరారు చేసింది. 2022 ఎన్నికలలో తన ప్రత్యర్థి, వామపక్ష నాయకుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా చేతిలో ఓడిపోయిన తర్వాత కూడా అధికారాన్ని చేజిక్కించుకోవాలని కుట్ర పన్నినట్లు తేలడంతో కోర్టు శిక్ష విధించింది. కోర్టు తీర్పుపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అశ్చర్యం వ్యక్తం చేశారు. బోల్సో నారోకు ట్రంప్ మద్దతు ప్రకటించారు. 2022లో బ్రెజిల్‌లో జరిగిన ఎన్నికల్లో ఓటమి చెందిన బోల్సోనారోపై.. ఆ సమయంలో దేశంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దురాక్రమణకు దిగిన బోల్సోనారో మద్దతుదారులు రాజధానిలోని అత్యంత కీలకమైన భవనాలపై దాడికి తెగించారు. దేశాధ్యక్షుడి అధికారిక నివాసం, కాంగ్రెస్, సుప్రీం కోర్టు ముందున్న బారికేడ్లను బద్దలుకొట్టి, భవనాల గోడలెక్కి అద్దాలు, కిటికీలు ధ్వంసం చేశారు. ఈయనతోపాటు పాటు మరో 33 మందిపై అభియోగాలు నమోదయ్యాయి. దీనిపై సుప్రీంకోర్టు ప్యానెల్‌లో విచారణ జరిపింది. కుట్ర నిజమని తేలడంతో బ్రెజిల్ శిక్ష ఖరారు చేసింది.

## ట్రాన్స్‌కో ఇన్‌ఛార్జి జెఎమ్‌డిగా పృథ్వీతేజ్

AP TRANSCO

అమరావతి బ్యూరో : ఎపి ట్రాన్స్‌కో ఇన్‌ఛార్జి జెఎమ్‌డిగా ఐ పృథ్వీతేజ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇందుకు సంబంధించిన జిఓ 86ను ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ శుక్రవారం విడుదల చేశారు. ట్రాన్స్‌కో జెఎమ్‌డిగా ఉన్న కీర్తిని తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డిగా ఉన్న పృథ్వీతేజ్‌కు ట్రాన్స్‌కో జెఎమ్‌డికి ఎపి పవర్ కో-ఆర్డినేషన్ కమిటీ మెంబర్ కన్వీనర్‌గా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది.

# దోహాపై జరిగిన దాడిని ఖండించిన ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి



జెనీవా : ఇటీవల కతార్ రాజధాని దోహాపై జరిగిన దాడులను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్‌ఎస్‌సి) గురువారం ఖండించింది. అయితే అమెరికా సహా 15మంది సభ్యులు ఆమోదించిన ఈ ప్రకటనలో ఇజ్రాయిల్ గురించి ప్రస్తావించకపోవడం గమనార్హం. "ఉద్రిక్తతలను తగ్గించడం యొక్క ప్రాముఖ్యతను యుఎన్‌ఎస్‌సి సభ్యులు స్పష్టం చేశారు. మరియు కతార్‌కు తమ సంఘీభావాన్ని తెలిపారు. కతార్ సార్వభౌమాధికారం మరియు ప్రాదేశిక సమగ్రతకు మద్దతును పునరుద్ఘాటించారు" అని బ్రిటన్, ఫ్రాన్స్ రూపొందించిన ప్రకటన పేర్కొంది. "హమాస్ హత్య చేసిన వారితో పాటు బందీలను విడుదల చేయడం మరియు గాజాలో యుద్ధంను అంతం చేయడం తమ ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని కౌన్సిల్ సభ్యులు ఉద్ఘాటించారు" అని ఆప్రకటన పేర్కొంది."దోహాపై దాడి సభలో ఒక గట్టి సందేశాన్ని పంపుతోంది. గాజాలోకానీ, టెహ్రాన్‌లో కానీ , దోహాలో కానీ ఉగ్రవాదులకు ఎక్కడా ఆశ్రయం లేదు. ఉగ్రవాదులకు ఎటువంటి రక్షణ లేదు" అని ఇజ్రాయిల్ ఐక్యరాజ్యసమితి రాయబారి డాని డానన్ యుఎన్‌ఎస్‌సిలో దాడిని సమర్థించుకునేందుకు యత్నించారు. " ఉగ్రవాద నేతలు ఎక్కడ దాక్కున్నా వారిపై మేము చర్యలు తీసుకుంటాము " అని అన్నారు. హమాస్ నేతల హత్యే లక్ష్యంగా మంగళవారం దోహాపై ఇజ్రాయిల్ ఆర్మీ విరుచుకుపడిన సంగతి తెలిసిందే.

సాధారణంగా అమెరికా తన మిత్రదేశమైన ఇజ్రాయిల్‌ను రక్షించేందుకు యత్నిస్తుంది. కానీ ఏకాభిప్రాయం ద్వారా మాత్రమే ఆమోదించబడే యుఎన్‌ఎస్‌సి ప్రకటనకు అమెరికా మద్దతు ఇవ్వడం గమనార్హం. దోహాలో హమాస్ నేతలపై దాడి ద్వారా గాజాలో యుద్ధాన్ని ముగించే యత్నాలను ఇజ్రాయిల్ పక్కదారి పట్టిస్తోందని కతార్ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రెహమాన్ అల్-థాని పేర్కొన్నారు. కానీ మధ్యవర్తిత్వ ప్రయత్నాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. "శాంతి చర్చల్లో ఉన్న సమయంలో మా భూభాగంపై దాడి ఇజ్రాయిల్ ఉ

మిగతాది 3వ పేజీలో

# సెప్టెంబర్ 15 నుండి నైరుతి రుతుపవనాల నిష్క్రమణకు అవకాశం



న్యూఢిల్లీ : సెప్టెంబర్ 15 నుండి నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభమయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) శుక్రవారం పేర్కొంది. సెప్టెంబర్ 15నాటికి పశ్చిమ రాజస్తాన్‌లోని కొన్ని ప్రాంతాల నుండి నైరుతి రుతువపనాల ఉపసంహరణకు పరిస్థితులు అనుకూలంగా మారనున్నాయని ఐఎండి ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది, సాధారణ తేదీ జులై 8 కన్నా తొమ్మిది రోజులు ముందుగానే రుతుపవనాలు దేశవ్యాప్తంగా విస్తరించాయి. 2020 జూన్ 26 తర్వాత రుతుపవనాలు దేశవ్యాప్తంగా విస్తరించడం ఇదే మొదటిసారి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు మే 24న కేరళను తాకాయి. 2009 తర్వాత మే నెలలోనే రుతుపవనాలు కేరళను తాకడం ఇదే మొదటిసారి. రుతుపవనాల సీజన్‌లో ఇప్పటి వరకు దేశంలో 836.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాదారణ వర్షపాతం 778.6మి.మీ కాగా, 7శాతం మిగులుగా ఉంది.

# వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

## రెండు రోజుల పాటు భారీ వర్షాలు

## విపత్తుల నిర్వహణ సంస్థ



ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరం వెంబడి పశ్చిమ మధ్య ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్‌జైన్ తెలిపారు. రానున్న 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ చత్తీస్‌ఘడ్ మీదుగా పశ్చిమ వాయువ్యదిశగా కదిలే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. చత్తీస్‌ఘడ్, విదర్భ మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు అల్పపీడనద్రోణి కొనసాగుతుందన్నారు. అల్పపీడన ద్రోణి ప్రభావంతో రానున్న రెండు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి 40 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని ఆయన పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్‌డి ప్రఖర్‌జైన్ సూచించారు. ఈనెల13న ఏలూరు, కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈనెల 14న కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు,కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటినుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

# ఆపరేషన్ సింధూర్ పై అమెరికా జోక్యాన్ని వ్యతిరేకించిన టాప్ యూట్యూబర్ చార్లీ కిర్క్ దారుణ హత్య



వాషింగ్టన్ : టాప్ యూట్యూబర్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కి అత్యంత సన్నిహితుడు అయిన చార్లీ కిర్క్ దారుణ హత్యకు గురయ్యారు. ఈయన పెహల్గామ్ దాడి అనంతరం ఆపరేషన్ సింధూర్ సమయంలో అమెరికా జోక్యాన్ని వ్యతిరేకించారు. ఈ విషయంలో అమెరికా ప్రత్యక్షంగా జోక్యం చేసుకోకూడదని ఆయన హెచ్చరించారు. ఇది అమెరికాకు సంబంధించిన యుద్ధం కాదని యూట్యూబ్‌లో కూడా వరుస కథనాలను పోస్ట్ చేశారు. అయితే అనూహ్యంగా బుధవారం ఉతా కాలేజీలో జరిగిన ఓ కార్యక్రమంలో కిర్క్ దారుణ హత్యకు గురయ్యారు. దుండగులు ఆయన్ని కాల్చి చంపారు. ఈ నేపథ్యంలో ఆయన పెహల్గామ్ దాడి తర్వాత ఏవిధంగా స్పందించారు.. ఎలాంటి కథనాలను పోస్ట్ చేశారనే విషయాలను మీడియా హల్‌చల్ అవుతున్నాయి.

మిగతాది 3వ పేజీలో

# రష్యా చమురు కొనుగోలు ఆపిన తరువాతే భారత్‌తో చర్చలు

## అమెరికా వాణిజ్య కార్యదర్శి



వాషింగ్టన్ : రష్యా నుంచి చమురు కొనుగోళ్లు ఆపిన తరువాతే భారతదేశంతో వాణిజ్య చర్చలుంటాయని అమెరికా వాణిజ్య కార్యదర్శి హెూవార్డ్ లుట్నిక్ స్పష్టం చేశారు. గురువారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో హెూవార్డ్ మాట్లాడుతు భారత్ మాతో సరైన వాణిజ్య ఒప్పందాలు కోరుకుంటే రష్యా చమురు దిగుమతులు నిలిపేయాలన్నారు. 'అమెరికా ఒత్తిడితో భారత్ మరో రెండు, మూడు నెలల్లో చర్చలకు వస్తుంది. వారు క్షమించాలని కోరుతున్నారు, ట్రంప్‌తో చర్చలకు సిద్దంగా ఉన్నారు' అని అన్నారు. ఇదంతా రష్యాతో చమురు కొనడం ఆపేసిన తరువాతేనని పునరుద్ఘాటించారు. మరోవైపు మంగళవారం ట్రూత్ సోషల్ పోస్ట్‌లో ట్రంప్ " ఇండియా, అమెరికా మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కారానికి చర్చలు కొనసాగుతాయని సంతోషంగా ప్రకటిస్తున్నాను " అని చెప్పారు. తన మంచి స్నేహితుడు ప్రధాని మోడీతో త్వరలో మాట్లాడాలని ఆశిస్తున్నానని కూడా చెప్పారు. దీనిపై మోడీ ఎక్స్‌లో ప్రతిస్పందిస్తు భారత్, అమెరికాలు సహజ మిత్రులని, వాణిజ్య చర్చలతో ఇరు దేశాల సామర్థ్యాలు పెరుగుతాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఇండియా, చైనాపై వంద శాతం టారిఫ్‌లు విధించాలని యూరోపియన్ యూనియన్ (ఇయు)కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించడం కొసమెరుపు. ఇండియా, చైనాలు రష్యా చమురును పెద్ద స్థాయిలో కొనుగోలు చేస్తున్నందువల్లే రష్యా ఉక్రెయిన్‌పై తన దాడులను కొనసాగిస్తూ, ఆర్థికంగా లాభపడుతుందని వాషింగ్టన్ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. గతంలో పలుమార్లు ట్రంప్ రష్యా నుండి గ్యాస్ , చమురు దిగుమతి చేసుకోవద్దని యూరోపియన్ యూనియన్‌ను హెచ్చరించారు. ఇయు గత ఏడాది 19% గ్యాస్‌ను దిగుమతి చేసుకుంది. ట్రంప్ తాజా ప్రతిపాదనను ఇయు అంగీకరిస్తే కీలకమైన మార్పు అవుతుంది. ఇప్పటివరకు యూరోపియన్ యూనియన్ రష్యాపై ఆంక్షలు మాత్రమే విధించింది. త్వరలో జరగనున్న యూరోపియన్ యూనియన్, ఇండియా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ సమావేశంలో ఈ అంశం చర్చకు వస్తుందని పలువురు భావిస్తున్నారు.

# ఢిల్లీలో మాత్రమే ఎందుకు బాణాసంచాపై నిషేధం



న్యూఢిల్లీ : ఉన్నతవర్గం నివసిస్తున్నందున ఢిల్లీలో మాత్రమే బాణాసంచాపై నిషేధం విధించాలా అని సుప్రీంకోర్టు ఘాటుగా ప్రశ్నించింది. బాణాసంచాపై నిషేధం ఢిల్లీకి మాత్రమే పరిమితం కాకూడదని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు కూడా కాలుష్య రహితమైన గాలిని పొందే హక్కు ఉందని సుప్రీంకోర్టు శుక్రవారం మౌఖికంగా వ్యాఖ్యానించింది. వాయు కాలుష్యంపై నివేదికను సమర్పించాల్సిందిగా వాయు నాణ్యతా నిర్వహణ సంస్థ (సిఎక్యూఎం) ఆదేశించింది. ఈ పిటిషన్‌పై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. బాణాసంచాపై నిషేధాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసేలా ఒక ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి అభిప్రాయపడ్డారు. అలాగే ఈ పరిశ్రమపై ఆధారపడిన పేద ప్రజలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. శీతాకాలం, దీపావళి పండుగలు వస్తుండటంతో విచారణ చేపట్టింది. దేశంలోని ఇతర ప్రాంతాలు మరియు నగరాల్లో నివసించే పౌరులకు జాతీయ రాజధాని నగరంలోని ఉన్నతవర్గానికి లభించినంత ఉపశమనం ఎందుకు ఇవ్వకూడదని జస్టిస్ బి.ఆర్.గవారు ప్రశ్నించారు. ఇది జాతీయ రాజధాని నగరం లేదా సుప్రీంకోర్టు ఈ ప్రాంతంలో ఉన్నందున, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు కాకుండా కాలుష్య రహిత గాలి ఇక్కడ ఉండాలా అని ప్రశ్నించారు.

వాయుకాలుష్యాన్ని ఎదుర్కోవడానికి ఉన్నతవర్గానికి సొంత మార్గాలు ఉన్నాయని వాయుకాలుష్య కేసుల్లో అభిప్రాయం వ్యక్తం చేసే సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్ పేర్కొన్నారు.

# సైబర్ నేరగాళ్ల కొత్త తరహా మోసం ..!

తెలంగాణ : సైబర్ నేరగాళ్ల కొత్త తరహా బ్లాక్‌మెయిల్ ఉదంతం హైదరాబాద్‌లో కలకలం రేపింది. నగరానికి చెందిన ఓ ఎల్ఐసి ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేశారు. తాము పోలీసులం అని చెప్పి గత నాలుగు రోజులుగా బెదిరింపులకు దిగిన కేసు ఆందోళన కలిగిస్తుంది.

ఎల్ఐసి ఉద్యోగికి కొన్ని రోజుల క్రితం ఒక ఫోన్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను "క్రైమ్ బ్రాంచ్" పోలీసునని పరిచయం చేసుకున్నాడు. ఆ ఉద్యోగి వాట్సాప్ నెంబర్ ద్వారా "అశ్లీల వీడియోలు" షేర్ అయ్యాయని, దీనిపై తీవ్రమైన కేసు నమోదైందని బెదిరించాడు. ఈ కేసులో వెంటనే జైలుకు వెళ్లే అవకాశముందని, అరెస్ట్ కాకుండా ఉండాలంటే వెంటనే బ్యాంక్ వివరాలు, ఇతర వ్యక్తిగత సమాచారం ఇవ్వాలని ఒత్తిడి చేశాడు. సైబర్ నేరగాళ్లు తమ బెదిరింపులను మరింత నమ్మశక్యంగా మార్చేందుకు వీడియో కాల్స్ కూడా ఉపయోగించుకున్నారు. పోలీసుల యూనిఫాంలో ఉన్నట్లు నటిస్తూ, ఆ ఎల్ఐసి ఉద్యోగికి వీడియో కాల్ చేసి, "పోలీసులమ"ని నమ్మించారు. "మీరు సహకరించకపోతే, ఈ మధ్యాహ్నం లోగా అరెస్ట్ చేసి తీసుకెళ్తాం," అంటూ తీవ్రంగా బెదిరించారు. దీంతో సదరు ఉద్యోగి తీవ్ర ఒత్తిడికి, భయానికి గురయ్యాడు. ఆ ఉద్యోగి బ్యాంక్ వివరాలు, డబ్బు. ఏదో ఒక సాకుతో, డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయాలని ఒత్తిడి తెచ్చారు. వ్యక్తిగత ప్రతిష్టకు భయపడి, చాలా మంది ఇలాంటి బెదిరింపులకు లొంగిపోతారని సైబర్ నేరగాళ్లకు తెలుసు. అందుకే, సామాన్య ప్రజలను ఇలాంటి పద్ధతుల్లో టార్గెట్ చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా ఈ వేధింపులతో తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తున్న ఎల్ఐసి ఉద్యోగి, చివరకు పోలీసులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ ఉదంతం ప్రజల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. ఇలాంటి బెదిరింపులకు ఎవరూ లొంగకూడదని, వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సైబర్ క్రైమ్ నిపుణులు సూచిస్తున్నారు. ఎవరైనా సరే ఫోన్ ద్వారా డబ్బు లేదా బ్యాంక్ వివరాలు అడిగితే, అది కచ్చితంగా మోసమేనని గ్రహించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



# తెలంగాణ రైతాంగ పోరాటం గురించి మాట్లాడే అర్హత బిజెపికి లేదు

**-సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్**



**తెలుగు గళం న్యూస్ స్టేషన్‌ఘన్పూర్, సెప్టెంబర్ 12** స్టేషన్ ఘన్పూర్ మండలంలోని అక్కపెల్లిగూడెం, కోమటిగూడెం గ్రామాల్లో ఈరోజు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరణ,కరపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ..భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటం గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని స్పష్టం చేశారు.నాటి రోజుల్లో దొరలు,భూస్వాములు నైజాం సర్కార్ అండతో ప్రజలను వెట్టిచాకిరికి గురి చేసి,తిరగబడ్డ వారిని హత్యచేసారని ఆయన గుర్తు చేశారు.మహిళలను కూడా అనేక రకాల చిత్రహింసలకు గురి చేశారని చెప్పారు.అప్పుడు ప్రజలు ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకుల స్ఫూర్తితో గ్రామసంఘాలు ఏర్పాటు చేసుకుని దొరలపై పోరాటం చేశారని వివరించారు.పోరాటంలో పుచ్చలపల్లి సుందరయ్య,రావి నారాయణరెడ్డి,దేవుళ్ళపల్లి వెంకటేశ్వర్లు,మల్లు స్వరాజ్యం,చిట్యాల ఐలమ్మ, దొడ్డి కొమరయ్య తదితర నాయకులు ప్రజలకు మార్గనిర్దేశం చేశారని,ఆ ఉద్యమ ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిందని తెలిపారు.పోరాటంలో నలుగువేల మంది అమరులయ్యారని గుర్తుచేశారు.బిజెపి నాయకులు నేడు ఈ మహత్తర పోరాట చరిత్రను హిందూ-ముస్లిం వివాదంగా వక్రీకరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ఆ పోరాటంలో ముస్లింలైన మగ్దుం మోహినుద్దీన్,అబ్దుల్ ఖాదర్,సోయాబుల్లా ఖాన్,షేక్ బందంగి వంటి వీరులు ముఖ్యపాత్ర పోషించారని,హిందూ దొరలు హిందూ రైతాంగాన్నే దారుణంగా దోపిడీ చేశారని స్పష్టం చేశారు.తెలంగాణలో ఏ పల్లెకు వెళ్లినా ఎర్రజెండా చరిత్ర ఉంటుంది.ఆ చరిత్రను యువత తప్పనిసరిగా అధ్యయనం చేయాలి"అని ఆయన పిలుపునిచ్చారు.ఈనెల 17వ తేదీన జనగామలో జరిగే తెలంగాణ రైతాంగ పోరాట వార్షికోత్సవాల ముగింపు బహిరంగ సభకు సిపిఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ ఎం.ఏ.బేబీ,రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు.సభను విజయవంతం చేయాలని ప్రజలను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అక్కపెల్లిగూడెం,కోమటిగూడెం గ్రామ కార్యదర్శులు యార మోహన్, ఈదునూరి యాకయ్య, వృత్తి సంఘాల నాయకులు పోలాసు పద్మాకర్,మేడిద కుమార్,మారబోయిన మల్లయ్య,కూస అశోక్,పల్లెపు రవి,కొడెపక యాదగిరి,గొట్టం వెంకటయ్య,యర కుమార్,కోమురెల్లి యర భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వా'దయ'యూరియా

- ఉమ్మడి రేగొండ మండల వ్యాప్తంగా యూరియా కోసం రైతుల ఎదురుచూపులు
- క్యూలైన్ లలో వృద్ధులు,చంటి బిడ్డల తల్లులు
- అగమ్య గోచరంగా అన్నదాతల పరిస్థితి
- ఓ రోజు కూపన్ల జారీ.. మరో రోజు యూరియా



**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి రేగొండ**

పభుత్వ నిర్లక్ష్యం అధికారుల ఆలసత్వం రైతులకు అందాల్సిన యూరియా సకాలంలో పంట చేలకు అందించలేక పంటలు నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత రోజు రోజుకూ తీవ్రం కావడంతో రైతులు,మహిళలు,వృద్ధులు,చంటి బిడ్డల తల్లులు ఉదయం నుంచి యూరియా సెంటర్ల వద్ద బారులు తీరుతున్నారు.ఉమ్మడి రేగొండ, కొత్తపల్లి గోరి మండలాల్లో సొసైటీల,మన గ్రోమోర్ ద్వారా ఆగ్రో సెంటర్లకు సరఫరా చేస్తూ,సొసైటీ ల నుంచి గత కొన్ని రోజుల నుంచి వ్యవసాయ అధికారులు రోజు కొంత యూరియా గ్రామాల వారీగా అందజేస్తున్నారు.ఒక్కొక్క గ్రామ క్లస్టర్ పరిధి



గ్రామాలకు ఓ రోజు కూపన్లు ఓ రోజు యూరియా అందజేయడం వంటి కార్యక్రమాలు వ్యవసాయ అధికారులు సొసైటీ డైరెక్టర్లు పంపిణీ చేస్తున్నారు.యూరియా కొరత ఉమ్మడి మండల వ్యాప్తంగా ఉండడంతో రైతులు,మహిళలు,ఇంటి వద్ద ఉన్న చంటి బిడ్డల తల్లులు,వృద్ధులు,యువతి యువకులు సైతం ఉదయం నుంచే యూరియా సరఫరా చేస్తున్న కేంద్రాల వద్దకు బైకులపై తరలిరావడంతో సినిమా హాళ్లను, బైక్ స్టాండ్లను మరిపిస్తున్న దృశ్యాలు,సంఘటనలు రోజు మండల కేంద్రాలలో కనపడుతున్నాయి.ఏ రైతును అడిగిన తాము ఇంతకాలం పెట్టిన పెట్టుబడి,పంటలకు యూరియా సకాలంలో వాడకపోతే తాము పూర్తిగా నష్టపోతామని,కుటుంబ సభ్యులు సైతం క్యూ లైన్లు కడుతున్న యూరియా అందని పరిస్థితి నెలకొందన్నారు.రేగొండలో శుక్రవారం సుమారు 500 మంది రైతులు క్యూ లైన్లు కట్టడం కనిపించింది,12 టన్నుల యూరియా రావడంతో వ్యవసాయ అధికారులు కూపన్లను రైతులకు అందజేశారు.మధ్యాహ్నం వరకు టోకెన్లు తీసుకుంటున్న నేపథ్యంలో వందలాదిగా రైతులు క్యూ కట్టారు.రోజువారిగా సొసైటీలకు 400 చొప్పున యూరియా బస్తాలు పంపిణీ జరుగుతున్న సరియైన యూరియా అందలేకపోవడంతో రైతుల తీవ్ర అసహనానికి గురవుతున్న సందర్భాలు ఉన్నాయి.ఒక్కో సొసైటీ వద్ద కు 500 నుంచి 800 వరకు రైతులు తరలిరావడంతో సినిమా హాల్లను తలపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో రైతులు అధికారులతో గొడవలు పడకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసిన అక్కడక్కడ గొడవలు జరుగుతున్న సంఘటనలు కూడా తలెత్తుతున్నాయి.యూరియా కొరత రోజు రోజు అధికం కావడంతో రైతులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు.యూరియా కొరత వెంటనే ప్రభుత్వం తీర్చేలా అధికారులు స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.కొరత తీరకుండా మందు జాగ్రత్తగా క్లస్టర్ గ్రామాలగా ఎంపిక చేసి ఒకరోజు కూపన్లు మరో రోజు యూరియా బస్తాలను,అది కూడా ఒక బస్తా ఇచ్చి చేతులు దులుపుకుంటూ ఉండడంతో రైతులు భగ్గుమంటున్న దృశ్యాలు మండలం లో కనిపిస్తున్నాయి.ఇటీవల క్లస్టర్ గ్రామాలుగా గుర్తించిన రేగొండ,కొత్తపల్లి గోరి వ్యవసాయ అధికారులు రోజువారిగా ఆయా గ్రామాల్లోని రైతులకు పంపిణీ చేస్తున్న సంఘటనలు ఉన్నాయి.మండలంలోని బాలయ్య పల్లె,విజయ పల్లెల ఆదివారం నుంచి 400 బస్తాలకు గాను వ్యవసాయ అధికారి ఆదేశంతో ఏఈఓ లతో కూపన్లు జారీ చేయడం కార్యక్రమాన్ని చేపట్టారు. దానితో బాలయ్యపల్లె,విజ్జయ్య పల్లె రైతులు తరలివచ్చి క్యూలు కట్టి మరీ కూపన్లు తీసుకోవడం జరిగింది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు రైతులకు సరిపడేలా యూరియా సరఫరా చేసీ పంటలు ఆదుకోవాలని ఉమ్మడి మండల గ్రామాల్లోని రైతులు కోరుతుండగా,యూరియా పంపిణీ కేంద్రాలకు తరలివచ్చిన జూబ్లీ నగర్ మాజీ సర్పంచి బిక్య నాయక్ రైతుల బాధలను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకునేది పోయి మరింత అప్పుల ఊబిలోకి రైతులను తోస్తుందని,రైతులకు కావాల్సిన యూరియా అందించి ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని అన్నారు.మహిళా రైతులు బండ సౌందర్య,అంబోత్ కళ్యాణి, శ్రీపతి బిక్షపతి లు ప్రభుత్వ ధోరణి పట్ల తీవ్రంగా మండిపడ్డారు.గత పది ఏళ్లలో చూడని అభివృద్ధిని తాము ఇప్పుడు చూస్తున్నామని ప్రభుత్వాన్ని వారు ఎద్దేవా చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా అందించలేక రైతులను కించపరిచే విధంగా మాట్లాడడం పట్ల తీవ్రంగా మండిపడుతున్న సంఘటనలు కనబడుతున్నాయి. మార్పు మార్పుని కోరుకుంటే దేశానికి అన్నం పెట్టే రైతుకు నరకం కనపడుతుందని పలువురు రైతులు కన్నీటి పర్యంతం చెందుతున్న సంఘటనలు కనబడుతున్న అధికారులు పాలకులు స్పందించకపోవడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు.

# మృతుడి కుటుంబానికి స్నేహితులు,గ్రామ ప్రజలు,బంధువుల ఆర్థిక సాయం



**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి రేగొండ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని నాగుర్లపల్లి గ్రామానికి చెందిన బాల్యమిత్రుడు కుంట దేవేందర్ రెడ్డి కొద్ది రోజుల క్రితం ఆక్సిడెంట్ లో హఠాత్తుగా మరణించగా గ్రామ ప్రజలు,బాల్య మిత్రులు,బంధువులు,శ్రేయోభిలాషులు వివిధ గ్రామాలకు సంబంధించిన మిత్రులు( 2,50,000)రెండు లక్షల యాభై వేయ్యిల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా కుటుంబానికి అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వడిజ రాజు,నల్ల భాస్కర్,మోరే ముఖేష్ రెడ్డి,కుంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకొడపాక గ్రామంలోఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు



**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి**

స్టేషన్ ఘన్పూర్ మండలంలోని అక్కపెల్లిగూడెం, కోమటిగూడెం గ్రామాల్లో ఈరోజు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరణ,కరపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ..భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటం గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని స్పష్టం చేశారు.నాటి రోజుల్లో దొరలు,భూస్వాములు నైజాం సర్కార్ అండతో ప్రజలను వెట్టిచాకిరికి గురి చేసి,తిరగబడ్డ వారిని హత్యచేసారని ఆయన గుర్తు చేశారు.మహిళలను కూడా అనేక రకాల చిత్రహింసలకు గురి చేశారని చెప్పారు.అప్పుడు ప్రజలు ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకుల స్ఫూర్తితో గ్రామసంఘాలు ఏర్పాటు చేసుకుని దొరలపై పోరాటం చేశారని వివరించారు.పోరాటంలో పుచ్చలపల్లి సుందరయ్య,రావి నారాయణరెడ్డి,దేవుళ్ళపల్లి వెంకటేశ్వర్లు,మల్లు స్వరాజ్యం,చిట్యాల ఐలమ్మ, దొడ్డి కొమరయ్య తదితర నాయకులు ప్రజలకు మార్గనిర్దేశం చేశారని,ఆ ఉద్యమ ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిందని తెలిపారు.పోరాటంలో నలుగువేల మంది అమరులయ్యారని గుర్తుచేశారు.బిజెపి నాయకులు నేడు ఈ మహత్తర పోరాట చరిత్రను హిందూ-ముస్లిం వివాదంగా

# ఎరుకల కులస్తులకు ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి**

## ఎరుకల కులస్తులకు అందని ఎస్టి కార్పొరేషన్ నిధులు



**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి రేగొండ**

రాష్ట్రంలో వెనుకబడిన కులాల్లో అత్యంత వెనుకబడిన ఎరుకల కులస్తులకు ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటుచేసి ప్రభుత్వం ఆదుకోవాలని ఎరుకల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి కోరారు.ప్రభుత్వాల నుంచి ఎస్టి కులాలకు కార్పొరేషన్ ద్వారా అందక మరి ఎంతో పడిపోతున్న ఎరుకలను ప్రభుత్వాలు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా నిధులను అందించి వెనుకబడిన వారిని ప్రోత్సహించి అభివృద్ధి పరచాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మేరకు ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో దుగ్యాల స్వామి మాట్లాడుతూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఎస్టి కార్పొరేషన్ నిధులు మా ఎరుకల కులస్తులకు అందడం లేదని,మాకు రావాల్సిన వాటా మాదాకా రావడం లేదని స్వామి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వనికి విజ్ఞప్తి చేస్తూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా ఎరుకల కులస్తులను గుర్తించి ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ అమలు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని గుర్తు చేశారు.ఈ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో మా ఎరుకల కులస్తుల వాటా కూడా ఉందన్న విషయం పాలకులు గుర్తించుకోవాలని,అంతేకాకుండా ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ కూడా మా ఎరుకల కులస్తుల బ్రతుకులు మాత్రం మారట్లేదనీ స్వామి విచారం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మా ఎరుకల కులస్తులకు రిజర్వేషన్ అవకాశం కల్పించాలని కోరుకుంటూ,అలాగే మా జాతి వృత్తి పరంగా ఆర్థిక పరంగా ఉద్యోగ పరంగా మా జాతి బల పడే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం భూపాలపల్లి జిల్లా కమిటీ తరుపున కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కూరకుల చిన్న మల్లయ్య,రేగొండ మండల అధ్యక్షులు దేవరకొండ సారంగం,గణపురం మండల అధ్యక్షులు కేంభర్తి సదయ్య,గోరుకోతపల్లీ మండల అధ్యక్షులు పాలకుర్తి సమ్మయ్య, తదితర జిల్లా నాయకులు,మండల నాయకులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపల్లి గ్రామంలో బేయర్ కంపెనీ వారి రైతు అవగాహన సదస్సు నిర్వహణ



**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి రేగొండ మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో బేయర్ కంపెనీ వారు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.జగ్గయ్యపల్లి-రామగుండాలపల్లి రోడ్డు లో గల రైతు ముడుపు చేన్నపరెడ్డి వరి పొలంలో బికోట గుళికల గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బేయర్ కంపెనీ సూపర్వైజర్ పిల్లల శివ సాయి పాల్గొని రైతులకు బేయేర్ కంపెనీ యొక్క నూతన ఉత్పాదన అయినా బికోటా గుళికల గురించి వివరించి,రైతులు వారి పొలాలలో ఈ గుళికలను వాడి మొగి పురుగును వరిలో పూర్తిగా అరికట్టవచ్చుని,తద్వారా తమ ఉత్పాదకతను వాడి ఐదు నుంచి ఆరు సంచుల ధాన్యాన్ని ఎక్కువగా పొందవచ్చని అన్నారు.అలాగే బేయెర్ కంపెనీ యొక్క లెసెంట,వయాగో మందుల యొక్క పనితీరును రైతులకు ఆయన వివరించారు.రైతులు బేయర్ కంపెనీ యొక్క మందులను వాడి ఆర్థికంగా మెరుగుపడవచ్చని అన్నారు.అలాగే రైతులు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పనిసరిగా చేతులకు గ్లౌజులు,ముఖానికి మాస్కులు ధరించి గాలి దిశను బట్టి మందులను పిచికారి చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు తమ సందేహాలను ఆయనతో పంచుకొని తగు సూచనలతో పాటు సలహాలను పొందారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్




శ్రీనివాస్,ఫీల్డ్ ఆఫీసర్ అన్నారపు రమణారెడ్డి,జగ్గయ్యపల్లి, రామగుండలపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష



**తెలుగు గళం న్యూస్ /సెప్టెంబర్ 12** : నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన బాలికను ముద్దాయి వివాహం చేసుకుంటానని నమ్మించి 2018 డిసెంబర్ 14న కిడ్నాప్ చేసిలైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ కేసులో ముద్దాయి సాకే రాజకుమార్ అలియాస్ పెద్దకు 20 యేళ్ల జైలు శిక్ష రూ.2.5 లక్షల జరిమానా విధిస్తూ కర్నూలు జిల్లా ఫోక్సో కోర్టు జిల్లా న్యాయమూర్తి ఇ. రాజేంద్రబాబు శుక్రవారం తీర్పు చెప్పారు. న్యాయస్థానం 20 మంది సాక్షులను విచారించిన అనంతరం ముద్దాయిపై నేరం రుజువు కావటంతో జైలు శిక్ష, జరిమానా విధించారు. ఈ కేసులో మిగతా నలుగురు ముద్దాయిలపై నేరం రుజువు కానందున వారిపై కేసును కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పోక్సో కోర్టు పిపి సి.వి శ్రీనివాసులు వాదించారు.

# రైతులను సమన్వయ పరుస్తున్న ఏఎస్ఐ చిట్టిబాబు



**తెలుగు గళం ధర్మసాగర్ న్యూస్,సెప్టెంబర్ 12** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని రైతు వేదిక వద్ద యూరియా కోసం రైతులు భారీగా తరలి వచ్చారు.ఈ సందర్భంగా టోకెన్లు పంపిణీ చేసే క్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల నిమిత్తం పోలీసులు పర్యవేక్షించారు.ప్రత్యేకంగా ఏఎస్ఐ చిట్టిబాబు రైతులను శాంతియుతంగా,క్రమపద్ధతిగా టోకెన్లు పొందేలా సమన్వయం చేశారు.ఆయన మార్గనిర్దేశంతో రైతులు ఎలాంటి ఇబ్బందులు ,గందరగోళం లేకుండా క్రమంగా టోకెన్లు పొందుతున్నారు.రైతులు పోలీసు విభాగం సహకారాన్ని అభినందిస్తూ,ఈ విధంగా సమన్వయం చేయడం వలన ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకపోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# లోక్అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎస్ ఐ షా ఖాన్**



**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ని కోర్టు పరిధిలో నేడు (శనివారం) జరిగే లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్ఐ మహమ్మద్ షా ఖాన్ పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు కొత్తపల్లి గోరి ఎస్సై దివ్య ఆదేశాలతో సెకండ్ ఎస్ఐ షా ఖాన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో శుక్రవారం లోక్ అదాలత్ పై జగ్గయ్యపేట గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రజలు చిన్నచిన్న సమస్యలతో న్యాయస్థానంలో కేసుల పరిష్కారం కోసం తిరుగుతున్న వారి సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే లోక్ అదాలత్ ను రాజి మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని ఎస్ఐ సూచించారు.లోక్ అదాలత్ ద్వారా సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేసేలా కోర్టు వెలుపల ప్రజల సమక్షంలో సామరస్యంగా పరిష్కరించడం లోక్ అదాలత్ యొక్క లక్ష్యం అని,సమయం ఆదా అవుతున్న నేపథ్యంలో ప్రజలు,కక్ష దారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా యువత పార్టీ నాయకులు అవగాహన కల్పించాలని ఎస్సై షా ఖాన్ సూచించారు.ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది కిరణ్ సింగ్,నాయకులు ముడుపు అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ అమ్ముల రాజయ్య,జిపు డ్రైవర్ రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరకాలలో గల్లీగల్లీకీ గుడుంబా,బెల్ట్ షాపులు



**తెలుగు గళం న్యూస్,పరకాల సెప్టెంబర్ 12** పరకాలలో గల్లి గల్లి గుడుంబా బెల్ట్ షాపులు వెలసి ప్రజల ప్రాణాలు పోతున్నాయి.ముఖ్యంగా అంబేద్కర్ సెంటర్ రాజీపేటలో ఎక్కువగా మధ్యపానానికీ బానిసలుగా మారి పచ్చి గుడుంబా,గంజాయి మత్తు తీస్కొని చిన్న చిన్న వయసులోనే మరణిస్తున్నారని బాధపడ్డారు.ఇలాంటి పరిస్థితి లేకుండా గుడుంబా బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని బొచ్చు రాజు డిమాండ్ చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడాలని ఎక్సైజ్ శాఖకు వినతి పత్రం అందజేశారు.

# పర్వతగిరి మండలంలోని 13 గ్రామాలకు నూతన జిపిఓలు



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/సెప్టెంబర్ 12** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని 13 రెవెన్యూ గ్రామాలకు నూతన గ్రామ ప్లాన్ ఆఫీసర్లు బాధ్యతలు చేపట్టారు వడ్లకొండకు ఎల్ వెంకటయ్య బూరుగుమడ్లకు అనిల్ చింత నెక్కొండకు మైనుద్దీన్, ఏనుగల్లు 1 రమేష్, ఏనుగల్లు 2 శ్రీరాములు, గోపనపల్లి అరుణ, కన్నడకు నరసయ్య' కొంకపాక ఎల్లయ్య పర్వతగిరి 1 స్నేహలత పర్వతగిరి 2 రమేష్' తురకల సోమవారం సారంగపాణి 'అన్నారం రాజు' చౌటపల్లి యాకయ్య లు బాధ్యతలు నిర్వహిస్తారు.



# టాప్ యూట్యూబర్ చార్లీ కిర్క్ దారుణ హత్య



భారత్‌లో పెహల్గామ్‌లో జరిగిన దాడిపై చార్లి కిర్క్ స్పందించి యూట్యూబ్‌లో విశ్లేషణాత్మక కథనాల్ని అప్‌లోడ్ చేశారు. 'భారతదేశంలో ఏం జరుగుతోంది', భారత్- పాక్ రెండు దేశాలు యుద్ధం అంచున ఉన్నాయి అనే శీర్షికతో విశ్లేషణాత్మకంగా వివరించారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తుందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాకిస్తాన్‌ను జిత్తులమారి యాక్టర్‌గా ఆయన అభివర్ణించారు. అలగే భారత్‌ని హిందూ మెజారిటీ దేశమని అన్నారు. పెహల్గామ్ దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. భారత్ పాకిస్తాన్‌లో తొమ్మిది ప్రదేశాల్లో జరిపిన వైమానిక క్షిపణి దాడుల వల్ల డజన్ల మందీ మృతి చెందారని, రెండు వైపులా విమానాలు ధ్వంసమయ్యాయని కిర్క్ ప్రస్తావించారు. భారత్, పాక్ రెండూ అణ్వస్త్ర శక్తులని కిర్క్ ఎత్తిచూపారు. కానీ ఈ విధ్వంసం వల్ల అణు ఉ ధృతి పెరిగిందని వాదించారు.

# ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనపై మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలు



రాయదుర్గం (అనంతపురం) : రాయదుర్గం నుంచి బెలుగుప్ప మీదుగా అనంతపురం వెళుతున్న ఆర్టీసీ బస్సు బెలుగుప్ప మండలం నక్కలపల్లి వద్ద మలుపు తీసుకుంటూ పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. శుక్రవారం రాయదుర్గం నుంచి బెలుగుప్ప మీదుగా అనంతపురం వెళుతున్న రాయదుర్గం డిపోకు చెందిన ఏపీఎస్ఆర్టీసీ బస్సు (ఎపి03జడ్-5208) నక్కలపల్లి దగ్గర బస్సు మలుపు తీసుకుంటూ పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది. ఈ బస్సులో 15 మంది ప్రయాణీకులున్నారు. ఒక వృద్ధ మహిళా ప్రయాణీకురాలు, కండక్టర్‌కి తీవ్రగాయాలయ్యాయి. పలువురు గాయపడ్డారు. వారందరినీ వెంటనే బెలుగుప్ప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకుని ప్రమాద ఘటనపై వెంటనే మంత్రి డిఎంహెచ్ఓ, ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంపీ




నార్పల (అనంతపురం) : అనంతపురం జిల్లా నార్పల మండలం గూగుడు గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ శు క్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ తెరపైకి నేవీ ఆయుధ డిపో

- అధికారులతో కలెక్టరేట్‌లో ఎంపి చర్చలు
- ఏడాదిలో పనులు ప్రారంభిస్తామని వెల్లడి
- గిరిజనుల్లో తీవ్ర కలవరం




**తెలుగు గళం న్యూస్,సెప్టెంబర్ 12** ఏలూరు ప్రతినిధి : ఏలూరు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెం పంచాయతీ పరిధిలో నేవీ ఆయుధ డిపో ఏర్పాటుకు మళ్లీ ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. దీంతో, గిరిజనుల్లో మరోసారి కలవరం రేపింది. మళ్లీ పోరాటానికి సిద్ధం అవుతున్నారు. నేవీ ఆయుధ డిపో ఏర్పాటును వ్యతిరేకిస్తూ వైసిపి ప్రభుత్వ హయాంలో రెండుసార్లు, టిడిపి కూటమి ప్రభుత్వం హయాంలో ఒకసారి మొత్తం మూడుసార్లు గ్రామసభల్లో గిరిజనులు తీర్మానించారు. అయినా, ప్రభుత్వం ముందుకే సాగుతుండడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేవీ ఆయుధ డిపో ఏర్పాటుకు శుక్రవారం హఠాత్తుగా ఎంపి పుట్టా మహేష్‌కుమార్ కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బరగం శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్, నేవీ అధికారులు హాజరైన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయుధ డిపో ఏర్పాటు చేస్తామని, దీనివల్ల ప్రజలకు ఎంతగానో మేలు చేస్తుందని మళ్లీ పాతపాటే పాటారు. స్థానిక ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తున్నామని, ఆయుధ డిపోపై వెనక్కి తగ్గుతున్నామని కొద్దికాలం క్రితం ఆయన ప్రకటించడంతో అంతా సద్దుమణిగిందని గిరిజనులు అనుకున్నారు.

## మూడేళ్లగా పోరాటం

జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెం పంచాయతీ దాట్లవారి గూడెం, వంకావారిగూడెం, మడకంవారిగూడెం, రమణక్కపేట, కొత్తసీమలవారిగూడెం మొత్తం ఐదు గ్రామాల పరిధిలో నేవీ ఆయుధ సామగ్రి డిపో ఏర్పాటుకు 2023లో వైసిపి ప్రభుత్వంలో ప్రయత్నించింది. మొత్తం 1,166 ఎకరాలు అవసరమంటూ నేవీ అధికారుల నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి. అధికారులు సర్వేలు సైతం నిర్వహించారు. ఈ సర్వేలను గిరిజనులు అడ్డుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏ పని చేపట్టాలన్నా గ్రామసభ అనుమతి తప్పనిసరి. దీంతో, వైసిపి హయాంలో రెండుసార్లు గ్రామసభలు నిర్వహించగా, నేవీ ఆయుధ డిపోకు వ్యతిరేకంగా తీర్మానాలు చేశారు. అంతేకాకుండా రోడ్డెక్కి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతులు అందించారు. దీంతో, వైసిపి ప్రభుత్వం వెనక్కి తగ్గింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక నేవీ ఆయుధ డిపోపై ముందుకు సాగేందుకు ప్రయత్నించింది. 2024 అక్టోబర్ 28న గ్రామసభ నిర్వహించింది. దీనికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కూడా హాజరయ్యారు. ఆయన సమక్షంలోనే గిరిజనులు ఆయుధ డిపోకు వ్యతిరేకంగా తీర్మానించారు. ఆయుధ డిపో ఏర్పాటు పట్ల ఎంపి మహేశ్‌కుమార్ చొరవ చూపడం పట్ల అప్పట్లో గిరిజనుల్లో ఆయనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దీంతో, ఎంపి స్పందిస్తూ, గిరిజనుల అభిప్రాయాన్ని గౌరవిస్తున్నామని, ఆయుధ డిపోపై వెనక్కి తగ్గుతున్నామని ఆ తర్వాత ప్రకటించారు. సమావేశం నిర్వహించడం పట్ల గిరిజనులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఎక్కడికిపోవాలి**

ఏలూరు జిల్లాలో పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలు ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు పేరుతో పోలవరం మండలంలో 25కుపైగా గ్రామాల్లోని గిరిజనులను తరలించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వందకుపైగా గ్రామాలను ఖాళీ చేయాల్సి ఉంటుంది. దీంతో, జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతం చాలావరకూ కనుమరుగవుతున్న పరిస్థితి ఉంది. నిర్వాసిత గిరిజనులను కొందరిని జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాలకే తరలించారు. మిగిలిన వారిని కూడా ఈ మండలాలకే తరలిస్తామని అధికారులు చెప్తున్నారు. ఇప్పుడు జీలుగుమిల్లి మండలంలో నేవీ డిపో ఏర్పాటు చేస్తే తాము ఎక్కడికిపోవాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయుధ డిపో ఏర్పాటైతే భూములను, ఉపాధిని కోల్పోతామని, గ్రామాలను ఖాళీ చేయాల్సి వస్తుందని, తాము ఎక్కడికిపోవాలని ఆందోళన చెందుతున్నారు. నావీ ఆంక్షలతో మండలంలో కూడా ప్రజల కదలికపైనా పరిమితులు విధిస్తారని వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ చూపాలి

## పరకాల సీఐ వి.క్రాంతికుమార్

- విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపం పెరుగుతోంది
- గురువులకు గౌరవం,భయం లేకపోవడం ఆందోళనకరం
- తల్లిదండ్రుల శ్రద్ధ,నియంత్రణ లేకపోవడం వల్లే సమస్యలు
- పిల్లలు తప్పుచేసినా టీచర్లను నిందించడం తగదు
- పిల్లలు చెడిపోవడానికి 60% కారణం ఫోన్లు,మీడియా,స్నేహితులు-40% తల్లిదండ్రులే
- ప్రేమ,గారాబం శృతిమించితే మొత్తానికి నష్టం
- చిన్నప్పటి నుంచే బాధ్యత,గౌరవం,ఓర్పు,సంస్కారం నేర్పాలి
- సమాజానికి ఉపయోగకరమైన పౌరులుగా తీర్చిదిద్దడం తల్లిదండ్రుల బాధ్యత



**తెలుగు గళం న్యూస్ పరకాల న్యూస్ ,సెప్టెంబర్ 12** పిల్లల పెంపకం,క్రమశిక్షణలో లోపం వలన సమాజం సమస్యలను ఎదుర్కొంటుందని పరకాల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.క్రాంతికుమార్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇప్పటి తరం విద్యార్థులు క్రమశిక్షణ పాటించడం లేదు.హెయిర్ స్టైల్స్,దుస్తుల విషయంలో ఉపాధ్యాయులు ఎన్నిసార్లు చెప్పినా మార్పు రావడం లేదు.గురువులకు గౌరవం లేకపోవడం,తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ,నియంత్రణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది.భయం,గౌరవం లేకుండా చదువు,సంస్కారం రావు"అని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే,కొంతమంది తల్లిదండ్రులు పిల్లలు చదవకపోయినా ఏమి కాదని,కానీ టీచర్లు కొట్టకూడదని చెప్పడం విచారకరమన్నారు.పిల్లల చెడిపోవడానికి స్నేహితులు,ఫోన్లు,మీడియా 60% కారణమైతే,మిగిలిన 40% మాత్రం తల్లిదండ్రులే కారణమని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటి పిల్లలు ఇంటి పనులు చేయడం లేదు.చదువు,కష్టం,బాధ్యత విలువ తెలియకపోవడంతో చిన్న వయసులోనే చెడు అలవాట్ల బారిన పడుతున్నారు.ప్రేమ,గారాబం శృతిమించితే మొత్తానికే నష్టం వస్తుంది.పిల్లల్లో మార్పు ఉపాధ్యాయుల సహకారంతోనే వస్తుంది.కాబట్టి వారిని నిందించడం మానుకోవాలి"అని పరకాల సీఐ క్రాంతికుమార్ పిలుపునిచ్చారు.సమాజానికి ఉపయోగకరమైన పౌరులుగా పిల్లలను తీర్చిదిద్దడం తల్లిదండ్రుల బాధ్యత అని ఆయన తేల్చిచెప్పారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ,గందరగోళం లేకుండా క్రమంగా టోకెన్లు పొందుతున్నారు.రైతులు పోలీసు విభాగం సహకారాన్ని అభినందిస్తూ,ఈ విధంగా సమన్వయం చేయడం వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# రోడ్డెక్కిన రైతన్నలు, ధర్నాకు మద్దతు తెలిపిన బి ఆర్ ఎస్

## ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తెలుగు గళం న్యూస్ రాయపర్తి / సెప్టెంబర్ 12** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఖమ్మం వరంగల్ హైవే లో రైతులు ధర్నా చేపట్టారు ఈ ధర్నాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ శాతగాని ప్రభుత్వం అని రైతులకు సమయానికి యూరియా అందించలేని ప్రభుత్వం ఎందుకు దండగ అని అన్నారు ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి ని రాయపర్తి మండల పోలీసులు, ఖమ్మం వరంగల్ హైవే లో వాహనాలు ట్రాఫిక్ లో చిక్కుకోవడంతో ఎర్రబెల్లిని పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ యొక్క ఆందోళనలో రాయపర్తి మండల వివిధ గ్రామ రైతులు బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఔషధ శాస్త్రాలలో డాక్టర్ సుష్మ ముచ్చుకోట విశేష ప్రతిభ

**తెలుగు గళంసెప్టెంబర్ 12**



అనంతపురం : అనంతపురం జిల్లా గర్వకారణంగా నిలిచిన డాక్టర్ సుష్మ ముచ్చుకోట, ఔషధ శాస్త్రాలలో విశేష ప్రతిభ కనబరుస్తూ, పరిశోధనలో నూతన ప్రమాణాలను నెలకొల్పారు. 2025 సెప్టెంబర్ 12న వెల్స్ యూనివర్సిటీలో జరిగిన పదహారవ వార్షిక పట్టాభిషేక మహాసభలో ఆమెకు గౌరవప్రదమైన డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్ డి) డిగ్రీ ప్రదానం చేయబడింది. ఆమె పరిశోధన "కాంకరెంట్ కీమోథెరపీ తీసుకుంటున్న సర్వైకల్ క్యాన్సర్ రోగులలో క్లినికల్ పరామితులు, జీవన నాణ్యత, టాక్సిసిటీ పోలిక (2019%-%2025)" చేశారు. ఈ పరిశోధన వెల్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఈ.భవ్య, మార్గదర్శకత్వంలో అనంతపురం జిల్లా పరిధిలో నిర్వహించబడింది. ఈ అధ్యయనం గ్రామీణ ప్రాంతాల్లో సర్వైకల్ క్యాన్సర్ చికిత్సా ఫలితాలు, జీవన నాణ్యత మెరుగుపరచడానికి విలువైన సూచనలను అందిస్తుంది.

డాక్టర్ సుష్మ ముచ్చుకోట పిహెచ్ డి (గోల్డ్ మెడల్స్ %\u0c21% డిస్టింక్షన్ %-% జెటిఎన్ టియు ), బిబిఎం, ఎల్ ఎల్ బి డిగ్రీలు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో పూర్తి చేసి అనేక జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధన పత్రాలు ప్రచురించారు. ప్రస్తుతం ఆమె అదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, బెంగళూరు లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. ఈ మహాసభకు శ్రీ అర్జున్ రామ్ మేఘవాల్, గౌరవనీయ కేంద్రమంత్రి (స్వతంత్ర బాధ్యత) %-% న్యాయశాఖ %\u0c21% పార్లమెంటరీ వ్యవహారాల రాష్ట్ర మంత్రి హాజరై, డాక్టర్ ఇశరి కె. గణేష్, వీస్టాస్ చాన్స్‌లర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. డాక్టర్ సుష్మ ముచ్చుకోట బహుళ విద్యా ప్రస్థానం, పరిశోధన పట్ల అంకితభావం, సమాజ సేవా దృక్పథం యువతకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి.

# మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన

## పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి





**తెలుగు గళం న్యూస్ పరకాల న్యూస్ ,సెప్టెంబర్ 12** సంగెం మండలం వెంకటాపురం మరియు కృష్ణానగర్ గ్రామంలో బాల వికాస వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మరియు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రారంభించారు.గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.బాల వికాస వారి సేవలు అభినందనీయమని, పరకాల నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.బాల వికాస కేంద్రంతో తనకు గత కొద్ది సంవత్సరాలుగా అనుబంధం ఉందని,వారు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ల,మహిళలను చైతన్యవంతులను చేయడంలో బాల వికాస కేంద్రం ముందుంటుందని, మహిళల ఆర్థికాభివృద్ధికి సంస్థ నిర్వాహకులను కృషి చేయడం,అలాగే కులాల మతాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. బాలావికాస కేంద్రం ద్వారా రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలందించాలని తెలిపారు.

# ఒంటిమామిడిపల్లి చెరువులో మత్తడి వరకు నీరు రైతుల్లో ఉత్సాహం



**తెలుగు గళం న్యూస్ ఐనవోలు** హనుమకొండ జిల్లా,ఐనవోలు మండలం,ఒంటిమామిడిపల్లి గ్రామంలో గురువారం కురిసిన వర్షంతో ఎల్లమ్మ చెరువులో నీరు మత్తడి వరకు చేరింది.దీని ఫలితంగా గ్రామ రైతుల్లో ఆనందం నెలకొంది.రాబోయే రబీ సీజన్‌లో పంటలు సమృద్ధిగా పండుతాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటివరకు నీటి సమస్యతో ఆందోళన చెందిన రైతులు,ఈ వర్షంతో ఊరట పొందారు.చెరువులో నిండిన నీటి వలన సాగునీటి కొరత ఉండదన్న నమ్మకం కలిగింది.వర్షపాతం సమయానికి రావడంతో రైతాంగం ఉత్సాహంగా రాబోయే పంటల సీజన్‌కు సన్నద్ధమవుతోంది

# ధర్మసాగర్ లో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

**ధర్మసాగర్ (తెలుగు గళం) సెప్టెంబర్ 12**



ధర్మసాగర్ మండలంలో సిపిఐ పార్టీ కొట్టే వెంకటేష్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటం ఉత్సవాల్లో భాగంగా నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా భూ సమస్యల వ్యవస్థ కబంధహస్తాల నుంచి విముక్తి కలిగించేందుకు నాడు కమ్యూనిస్టు పార్టీ నాయకులు చేసినది ప్రపంచంలోనే మరచిపోలేనిదని. పోరాటంలో భాగంగా ధర్మసాగర్ మండల కేంద్రంలో పలు గ్రామాల్లో జోహార్లు అయినటువంటి అమరవీరులను గుర్తు చేసుకుని మాజీ ఎమ్మెల్యే బొడ్డు అబ్రహం, మాజీ సర్పంచ్ తోకల రాజిరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి పాటలతో వారి పోరాటస్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. వారోత్సవాల్లో సందర్భంగా నాటి చరిత్రను గుర్తుచేసుకొని స్ఫూర్తి పొందటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని కర్రె బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యుడు ఆధార్ శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మునగాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# రాయదుర్గంలో తాగునీటి సరఫరా మెరుగుపరుస్తాం

## : ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

**తెలుగు గళం సెప్టెంబర్ 12**



రాయదుర్గం : రాయదుర్గం పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రాయదుర్గం పట్టణంలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన తాగునీటి సరఫరా పైప్ లైన్ పనులకు శుక్రవారం పట్టణ పొలిమేరలోని బళ్ళారి రోడ్డు వద్ద ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో పట్టణవాసులు తనకు 16వేల భారీ మెజారిటీ ఇచ్చారని గుర్తు చేశారు. తనపై నమ్మకం, విశ్వాసంతో ఇచ్చిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నెరవేర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గత టిడిపి పాలనలో చేపట్టిన రోడ్ల విస్తరణ పనులు, అర్ధాంతరంగా ఆగిన రైల్వే వంతెన పనులు పూర్తి చేయటంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. కనేకల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుండి పట్టణానికి నీటి సరఫరా చేస్తున్న పైప్ లైన్ మరమ్మతు పనులకు మరో రూ.40 లక్షల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. రాయదుర్గంలో నీటిశుద్ధి కేంద్రం నుంచి వాటర్ ట్యాంక్ వరకు కొత్తగా పైప్లైన్ ఏర్పాటు చేస్తుండడంతో మూడు కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుందన్నారు. దాంతో పట్టణంలోనీ 30, 31, 32 వార్డుల పరిధిలో తాగునీటి సరఫరా మెరుగుపడుతుందని చెప్పారు. ఇతర పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా రాయదుర్గం పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం పురపాలక సంఘం అధ్యక్షులు పోరాలు శిల్ప, వైస్ చైర్మన్ వలీ భాష, మునిసిపల్ వార్డు సభ్యులు, ప్రశాంతి, పద్మజ, జ్యోతి, శారద, గోవిందరాజులు, మాజీ సభ్యులు హనుమంతు, ధనర్జున, తిప్పేస్వామి, భారతి , పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ బాషా, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ సురేష్, టిడిపి నాయకులు కృష్ణమూర్తి, వేణు, శివప్రసాద్, వెంకటేశులు, రాజశేఖర, ఎల్లప్ప, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విజయవాడలో ఎపిపిఆర్ఎ రాష్ట్ర సదస్సు

**తెలుగు గళం సెప్టెంబర్ 12**

అమరావతి బ్యూరో : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఇపిఎస్-95పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడ బందరు రోడ్డులోని ఎంబివికెలో ఎపిపిఆర్ఎ రాష్ట్ర సదస్సు ఈనెల 13న నిర్వహిస్తున్నట్లు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఎపిపిఆర్ఎ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ఎ శాస్త్రి, కె.సత్తిరాజు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ బర్రా గోపీమూర్తి, కేరళ ఎఐసిసిపిఎఫ్‌పిఎ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.మోహనన్, యుటిఎఫ్ అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లుతో పాటు పలు యూనియన్ల రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు.శ్రీనివాసులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో పట్టణవాసులు తనకు 16వేల భారీ మెజారిటీ ఇచ్చారని గుర్తు చేశారు. తనపై నమ్మకం, విశ్వాసంతో ఇచ్చిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నెరవేర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.


ఉద్యోగ విరమణ అభినందన సన్మాన
మహోత్సవ ఆత్మీయ ఆహ్వానం
శ్రీమతి వంగోలు శాంతి కుమారి
ఉద్యోగ విరమణ వీడ్కోలు అభినందన సభ
తేదీ 14-09-2025 ఉదయం 11:30
స్థలం : తమ్మడపల్లి (జి)
ఆహ్వానించు వారు
పూర్వ విద్యార్థులు : 2007 -2008 బ్యాచ్